విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 10, అక్టోబర్ 2023

ఎక్స్‌ప్రెస్‌ల్లో జనరల్ బోగీలు పెంచాలి

నంద్యాల ఆర్‌ఎంకు ఏఐవైఎఫ్ వినతి

విశాలాంధ్ర - నంద్యాల : ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో జనరల్ బోగీలను పెంచాలని నంద్యాల రైల్వే మేనేజర్ దొరస్వామికు ఏఐవైఎఫ్ జిల్లాకార్యదర్శి నాగరాముడు ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎక్స్‌ప్రెస్ రైళ్లో జనరల్ బోగీలు పెంచాలని, ప్యాసింజర్ రైళ్లను పునః ప్రారంభించి, వందేభారత్ రైలు టికెట్ ధరలు తగ్గింపు, రైల్వే శాఖను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. ప్రయాణికుల భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత, రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మనోహర్, అంజి, చిరంజీవి, వెంకట్, హరి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

టీకే సింగ్ భూకబ్జా అక్రమాస్తులు.. ఆర్డీవో అవినీతిలపై విచారణ చేపట్టాలి

స్పందనలో డీఆర్‌వోకు సీపీఐ వినతి

భూకబ్జా, అక్రమాస్తులు కూడబెట్టిన టీకే సింగ్, అందుకు సహకరించిన అధికారులకు అందిన ముడుపులు,ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండానే ప్రభుత్వ ఉద్యోగాలను లక్షాది రూపాయలకు అమ్ముకుంటూ అవినీతికి పాల్పడుతున్న ఆత్మకూరు ఆర్డీవో మురియం దాసుల అవినీతి, అక్రమాలపై ఉన్నతాధి కారులతో విచారణ కమిటీ వేసి అందుకు సంబంధించిన నిజానిజాలను నిగ్గుతేల్చాలని కోరుతూ సిపీఐ నాయకులు సోమవారం స్పందన కార్యక్రమంలో ఆర్వీవోకు వినతి పత్రం సమర్పించారు.

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లాలో తిరుమలగిరి ఎస్టేట్, అగ్రసేని ఎస్టేట్ పేర్లతో రియల్ ఎస్టేట్ యజమాని బికే సింగ్ ప్రభుత్వ భూములు కబ్జా చేసి వెంచర్ల ద్వారా ప్రభుత్వ ఖజానాను గండి కొట్టే విధంగా ప్రయత్నిస్తున్నారని సీపీఐ నాయకులు ఆరోపిస్తున్నారు. సింగ్ అక్రమాస్తులపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆత్మకూరు ఆర్డీవో మురియం దాస్ ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా ప్రభుత్వ ఉద్యోగాలను లక్షల రూపాయలకు అమ్ముకుంటూ అవినీతికి పాల్పడుతున్నాడని, ఉన్నతాధికారులతో విచారణ కమిటీ వేసి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో డీఆర్వో పుల్లయ్యకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్,పట్టణకార్యదర్శి కె.ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయుడు, పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రెవెన్యూ యంత్రాంగాన్ని సక్రమమైన పద్ధతిలో నడుపుతూ ముందుకుసాగుతుండగా పాణ్యం తహసీల్దార్ కార్యాలయ రెవెన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అవినీతికి వత్తాసు పలుకుతూ ప్రభుత్వ భూములు అప్పగిస్తున్నారని విమర్శించారు. ఆర్డీవో దాస్ ప్రభుత్వ ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని, ఎంక్వైరీ కమిటీ వేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని లేని పక్షంలో సీపీఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

చేగువేరా ఫ్యాషన్ కాదు.. పోరాటాల స్ఫూర్తి

విశాలాంధ్ర- కర్నూలు : చేగువేరా అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవదువతారని చేగువేరా అంటే ఫ్యాషన్ కాదు పోరాటాల స్ఫూర్తి అని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు అన్నారు. సోమవారం డోన్‌లోని నక్కి రామన్న భవనంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో చేగువేరా 56వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లెనిన్ బాబు మాట్లాడుతూ అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా క్యూబా విముక్తి పోరాటంలో పాల్గొని విముక్తి చేయడంతో పాటు మంత్రిగా అనేక పదవులు ఉన్నప్పటికీ వాటిని వదులుకొని బొలివియా దేశంలో నియంత్రత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అమెరికా సీఐఏ ఏజెంట్ చేతిలో మరణించాడు. అమెరికా సామ్రాజ్యవాదులు చేగువేరని హత్య చేసి, నేడుఅదే అమెరికా సామ్రాజ్యవాదం అతని ఫోటోలు టీషట్లు, టోపీలతో వ్యాపార చేయడం సిగ్గుచేటన్నారు. నేటి యువత చేగువేరా పోరాటాల స్ఫూర్తిగా ఆదర్శంగా తీసు కోవాలని పిలుపునిచ్చారు.ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు జరిగే అన్యాయంపై ఎదిరించి పోరాడినప్పుడే చేగువేరాకు ఘన నివాళులర్పించిన వాళ్ళవుతావని తెలిపారు. నేడు ఒక దేశమే మరొక దేశం యుద్ధాలుచేయడం ఆధిపత్యం కోసమేనని, ప్రపంచ శాంతికి విఘాతం కల్పించే చర్యలను అందరూ వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సూర్యప్రతాప్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, వరదరాజులు, మధు, నాయకులు విజయ్, దివాకర్, రాఘవేంద్ర,నాయకులు రామ్మోహన్, మనోజ్, శశిధర్ రెడ్డి, సిద్ధార్థలు పాల్గొన్నారు.

అవుకు ఎస్ఐగా విష్ణు నారాయణ

విశాలాంధ్ర - అవుకు : అవుకు ఎస్ఐగా ఎం.విష్ణు నారాయణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉన్న విష్ణు నారాయణ ను ఉన్నతాధికారులు అవుకు పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు. అవుకు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న నరేంద్రను ఉన్నతాధికారులు బదిలీ చేశారు. విష్ణు నారాయణ కడప జిల్లాలో ఇంటెలిజెన్స్ ఎస్ఐగా, రుద్రవరం, బండి ఆత్మకూరు, కోడుమూరు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేశారు. బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదు అని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు.

వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడుదాం

టీడీపీ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్య క్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో టీడీపీ చేపట్టిన రిలేనిరాహార దీక్షలకు మల్లెల హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నియంత పాలన అధికార మదంతోనే చంద్రబాబును అరెస్టు చేయించారన్నారు. 2024 ఎన్నికలలో అరాచక పాలన ప్రభుత్వానికి ప్రజలు తప్పక బుద్ధిచెప్తారన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి మరక ఎరగని చంద్రబాబుపై బురద చలితే రాష్ట్ర ప్రజలు చేస్తూ ఊరుకోరని, ఎవరు ఎన్ని కుట్రలు చేసిన చంద్రబాబు త్వరలో నిర్దోషిగా కడిగిన ముత్యంల బయటికి వస్తారని మల్లెల రాజశేఖర్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, ఓబుల్ రెడ్డి, జైసూర్య, గని, అడ్వకేట్ నాగముణి, ఖలీల్ బేగ్, ముర్తుజావలి, జయకర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - బనగానపల్లె : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు "బాబుతో నేను" బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కొనం మేము సైతమంటూ బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ "ఉప్పర కులాల సంఘం" నాయకుల ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. సైకో జగన్ పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు.అనంతరం దీక్షలో పాల్గొన్న" ఉప్పర సంఘం నాయకులకు రిటైర్డ్‌టీచర్ పక్కిరారెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు భూషన్న, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, వేములపాడు సర్పంచ్ గుర్రప్ప, రాయలసీమ సలాం, ఖాదర్ ఇస్మాయిల్‌ఖాన్,నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించండి

విశాలాంధ్ర-డోన్ రూరల్ : డోన్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి, కరువు సహాయ చర్యలను చేపట్టాలని సీపీఐ అధ్వర్యంలో సోమవారం యు.కొత్తపల్లి గ్రామం లోని సచివాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ డోన్ పట్టణ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా నకిలీ విత్తనాలను రైతులకుఅమ్ముతున్న వాటిపై ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులు వంట వేసిన సమయం నుంచి వానలు సరిగ్గా కురవడం లేదని, అని దానివల్ల రైతులు త్రివంగా నష్టపోయరన్నారు. మండలాల్లో కారువు ఛాయలు కనిపిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి చీమకుట్టినట్లు కూడా లేదు అని దీని బట్టీ రైతుల పట్ల ప్రభుత్వం ఏవిధంగా ఉందో అనేది అర్ధమవుతుందని వారు అన్నారు. ఆర్భాటంగా ఎన్నికలు దగ్గరకు వచ్చిన సమయానికి డోన్‌లో పూర్తిస్థాయిలో చెరువులకు నీటిని నింపకుండా కేవలం ప్రచారమేకి పరిమితం అయ్యారని వారు మండి పడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎక్కరనికి రూ.30 వేలు కేటాయించాలని, కరువు సహాయక చర్యలు పెట్టాలని బ్యాంకులో అన్ని రకాల రుణాలన్నీ మాఫీ చేసి, వలసలు నివారించి గ్రామాల్లో తక్షణమే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు రామకృష్ణ, శాఖ కార్యదర్శి మనోహర్, పృథ్వీకుమార్, పెద్ద రాముడు, పెద్దయ్య, కంబగిరి, బాలు తదితరులు పాల్గొన్నారు

కరువు జిల్లాగా ప్రకటించాలి

ఏపి రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాలను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో డీఆర్వో పుల్లయ్యకు రైతు సంఘం జిల్లా కో-కన్వీనర్ సోమన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు వినతిపత్రం అందజేశారు. 2023లో జిల్లా వ్యాప్తంగా వర్షాలు లేక పోవడం, సమయానికి కేసీకి నీరు విడుదల చేయలేక ఆరుతడి పంటలు వేసుకోవాలని ప్రభుత్వం సూచించడం శోచనీయమన్నారు. భూముల రీ సర్వే పేరుతో రైతుల భూములు తగ్గించడం, రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందన్నారు. రైతులపై భారం తగ్గించడానికి ఎకరాకు రూ.50 వేల నష్ట పరిహారం ఇవ్వాలని డీఆర్వోను కోరారు. వినతిపత్రం అందించిన మద్దిలేటి, రాముడు తదితరులున్నారు.

చంద్రబాబుకు మద్దతుగా ఉద్యమం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జైలు నుంచి విడుదల అయ్యేంత వరకు తమ ఉద్యమం ఆగదని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు. బాబు గారికి తోడుగా మేము సైతం అంటూ సోమవారం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు సంఘీభావం తెలియజేసి అఖిల ప్రియ రిలేదీక్షలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబుకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే వైసీపీ ప్రభుత్వం రాజకీయంగా అరెస్టు చేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పీటీసీ చాంద్ బాషా,శేఖర్‌రెడ్డి, సల్లా నాగరాజు,హర్షవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, జమాల్ బాషా, కసినేని ఓబులేసు, టైలర్ భాష తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సౌకర్యాలకు చర్యలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం పంచాయతీలో సౌకర్యాలు వసతుల (పంచాయతీ డెవలప్మెంట్ ఇండెక్స్)పై మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో మధుసూదనరెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లాడీపీవో సూచనల మేరకు మండలంలోని గ్రామాలకు సంబంధించి పంచాయతీ డెవలప్మెంట్ ఇండెక్స్ గురించి మండల స్థాయి అధికారులు అందరితో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో మొత్తము 22 శాఖలకు సంబంధించి 9 థీమ్స్ 144 టార్గెట్స్ 577 ఇండికేటర్స్ ఉన్నాయన్నారు. ఇందుకు సంబంధించి గ్రామపంచాయతీలలో సౌకర్యాలు వసతులు కల్పించేందుకు సర్వే చేపట్టేందుకు ఫెసిలిటేటర్ ను నియమించడం జరిగిందన్నారు. 2022 - 23 సంవత్సరానికి సంబంధించి మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో సౌకర్యాలు వసతులు జనన మరణాలు తదితర అంశాలపై సర్వే ఆధారంగా ప్రణాళికలను రూపొందించుకొని పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాల్సి ఉందని అధికారులకు సూచించామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రవీంద్రప్రసాద్, ఈవోపీఆర్డీ శ్రీనివాసలు, శర్మ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నకిలీ విలేకరులపై కేసు నమోదు

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : స్పెషల్ పార్టీ పోలీసులమంటూ ఇసుక ట్రాక్టర్ యజమానిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఇరువురి నకిలీ విలేకరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రమేష్ రెడ్డి సోమవారం తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు ఇటీవల బనగానపల్లి, ఆళ్లగడ్డ నియోజకవర్గ ల్లోని ఇరువురు నకిలీ విలేకరులు బెలుం గ్రామ సమీపంలో ఇసుక ట్రాక్టర్ యజమానిని బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు. నకిలీ విలేఖరులు స్పెషల్ పోలీసులమని బెలుం వద్ద ఇసుకను తీసుకు వెళుతున్న ట్రాక్టరును ఆపారు. ట్రాక్టర్ వదలాలంటే డబ్బులు ఇవ్వాలని డ్రైవరును బెదిరించడంతో తన దగ్గర డబ్బులు లేవని యజమానికి సమాచారం ఇచ్చాడు. ఇరువురు నకిలీ విలేకరులు యజమానితో బేరం కుదుర్చుకొని ఫోన్‌పే ద్వారా రూ.5వేలు తీసుకున్నారు. ఫోన్ ద్వారా అన్ని రికార్డులు చేసుకున్న యజమాని డయల్ 100 ఫోన్ చేసి ఆధారాలు పంపగా,అందిన సమాచారంతో ఎస్ఐ అప్రమత్త మై ఇరువురి విలేకరులను అరెస్టు చేశారు.

తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



విశాలాంధ్ర - చాగలమర్రి : దేశంలో,రాష్ట్రంలో పోస్టల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని పోస్ట్ మాస్టర్ ప్రభాకర్ రెడ్డి,ఏఐపీఈయూ గ్రూప్-సి డివిజనల్ కార్యదర్శి మనోజ్‌కుమార్‌లు కోరారు. సోమవారం మండల కేంద్రమైన చాగలమర్రిలోని తపాలశాఖ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ సర్కిల్ పరధిలో మూసి వేయబడిన 30 తపాల కార్యాలయాలను వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్‌లను వెంటనే చెల్లించాలన్నారు. కార్యాలయాల్లో వినియోగించే సిస్టమ్స్, ప్రింటర్స్, మరమత్తులకు గురైనప్పుడు సిబ్బందికి ఇబ్బంది లేకుండా సర్వీసులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. లక్ష్యాల పేరిట ఉద్యోగులను మానసిక ఒత్తిడికి గురిచేయకుండా ఆపాలన్నారు. పోస్ట్‌మ్యానులకు ఇచ్చే బ్యాగులు వెంటనే అందజేయాలన్నారు. కార్యక్రమంలో తపాల ఉద్యోగులు వెంకటేష్ నాయక్, శ్రీనివాసులు, రవి, వెంగళరెడ్డిలు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే

విశాలాంధ్ర -ఆళ్లగడ్డ : నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పట్టించుకోవడం లేదని బీజేపీ ఇన్‌చార్జ్ భూమా కిషోర్‌రెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తాను పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొంటున్నామన్నారు. గ్రామాల్లో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. గడప గడపకు వెళ్తున్న ఎమ్మెల్యేకు సమస్యలు కనబడడం లేదా అని ప్రశ్నించారు. కొన్ని గ్రామాలలోని ఎస్సీ కాలనీలలో రోడ్లు బురదతో కూరుకుని పోయాయన్నారు. ఆళ్లగడ్డ పర్యటనకు వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రూ.100 కోట్లు నిధులు మంజూరు చేశారని ఆ నిధులతో పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రతి సచివాలయానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని .. కానీ ఆ నిధులతో ఏ పనులు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఆయన ఇంటి రోడ్డు తప్ప ఏది వేయలేదని ఆరోపించారు. ఒకవైపు మీదందా, మరోవైపు మాజీమంత్రి దందాతో ఆళ్లగడ్డ ప్రజలు బెంబేలు ఎత్తుతున్నారన్నారని ఎద్దేవా చేశారు.

మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి సచివాలయానికి వెళ్తానని, ఆ సచివాలయంలో సమస్యలను మీ దృష్టికి తెస్తామని, ఇప్పటి నుండి అయినా వాటిని పరిష్కరించాలని భూమా కిషోర్ రెడ్డి హితవు పలికారు. ఈసమావేశంలో సింగం భరత్‌రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతినెల వేతనాల కోసం ఎదురుచూపులేనా

విశాలాంధ్ర - బనగానపల్లె : ఉద్యోగ ఉపాధ్యాయులు గత కొన్ని నెలలుగా జీతాల కోసం ప్రతి నెల 10 నుండి 15వ తేదీ వరకు ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తుందని అలా జరగకుండా ఉండాలంటే ఉద్యోగ ఉపాధ్యాయులకు 1వ తేదీ జీతాలు చెల్లించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో మాధవ స్వామి మాట్లాడుతూ అక్టోబర్ 10వ తేదీ వస్తున్నప్పటికీ చాలా మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇంతవరకు వేతనాలు జమ కాకపోవడం దారుణమని పేర్కొన్నారు. ఉద్యోగస్తులు ప్రతినెల బ్యాంకులలో ఈఎంఐలు చెల్లించాల్సి ఉండటం.. జీతాలు సమయానికి పడకపోవడంతో ఎక్కువ పెనాల్టీ కట్టాల్సి వస్తోందన్నారు. ఇంటి అద్దె, నిత్యవసరాలు తీర్చుకోవడం, ఉద్యోగ ఉపాధ్యాయులకు కష్టతరంగా మారిందన్నారు. ఇకనైనా ప్రతినెల 1వ తేదీనే ప్రభుత్వం జీతాలు చెల్లించాలని కోరారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు మధుసూదన్‌రావు, వెంకటకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ సుబ్బరాయుడు నాయకులు కె.రమేష్, కె.శేఖర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహారదీక్షలకు సంఘీభావం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు నిరసిస్తూ పట్టణంలో సోమవారం చేపట్టిన రిలే నిరా హార దీక్షలు 29వ రోజుకు చేరాయి.దీక్షలకు శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవంలో అవినీతి మచ్చలేని చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసు పెట్టడంతో పలు రాష్ట్రాల్లోని యువత, ఐటీ ఉద్యోగులు స్వచ్ఛందగా రోడ్లపైకి వచ్చి మద్దతుగా నిలిచారన్నారు. కేంద్రం జోక్యం చేసుకుని రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. జగన్‌ను ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు శివరామరెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, మండల అధ్యక్షులు శివరామరెడ్డి, పట్టణ కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, రాజారెడ్డి, రామకృష్ణ, నాగూర్, రమేష్ గౌడు, వెంకటరావు, రవీంద్రబాబు, రామనరసయ్య, సతీష్, న్యామతుల్లా, గౌసు తదితరులు పాల్గొన్నారు.

సుదర్శన్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర -కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెలకుంట్ల సచివాలయం 2 పరిధిలో గత రెండు రోజుల క్రితం ముడియం సుదర్శన్ (40) గుండెపోటుతో మరణించారు. మృతుడు సుదర్శన్ కుటుంబానికి సోమవారం ఉపసర్పంచ్ సూర్యనారాయణరెడ్డి వైఎస్ఆర్ బీమా పథకంద్వారా తక్షణ సాయంగా రూ.పది వేలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో వెలిఫెర్ అసిస్టెంట్ రోసిరెడ్డి, వాలంటీర్ మధున్ జేయుడు పాల్గొన్నారు.

ఘనంగా చేగువేర వర్ధంతి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మండల కేంద్రమైన బేతంచర్లలోని సీపీఐ కార్యాలయ ఆవరణలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ అధ్యక్షతన ప్రపంచ విప్లవ వీరుడు చేగువేరా 56వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ పాల్గొని చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ 1928 మే 14న అర్జెంటీనా దేశం రొసారియా లో జన్మించిన ఆయన, చదివింది వైద్య విద్య అయినా ఈ ప్రపంచానికి పట్టిన చీడ పీడలను వదిలించడం కోసం తన పోరాటం తో ప్రపంచానికి పోరాట పటిమ చూపిన ప్రపంచ విప్లవకారుడు చేగువేరా దాదాపు 9 నెలల పాటు లాటిన్ అమెరికా దేశాలలో ప్రజలు అనుభవిస్తున్న కష్టాలను తెలుసుకోవడం బాధలను చూడడం కోసం తన మిత్రునితో కలిపి చేగువేరా చేసిన మోటార్ సైకిల్ యాత్ర అతని జీవితాన్ని గమ్యాని చేర్చాయి. తాను చదువుకునే రోజుల్లో క్యూబా ప్రజలు పడుతున్న బాధలను సాటి విద్యార్థి ఫిడెల్ కాస్ట్రో చేగువేరాకు చెప్పగా 1956 జనవరిలో క్యూబా పై దాడికి శిక్షణ ప్రారంభించారు కొత్త 82 మందితో సాయుధ దళం ఏర్పాటు చేసుకొని నవంబర్ నెలలో క్యూబాలో అతి పెద్ద నగరం పై ప్రారంభించారు. 1959లో బాటిస్టా నియంత నుంచి క్యూబా దేశానికి విముక్తి లభించింది. వీరుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల ఎల్లకృష్ణ, శ్రీకర్, దిలీప్, భాస్కర్, హరి, ప్రదీప్, మనోహర్, శరత్, నందు, విజయ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై ప్రత్యేక చొరవ చూపండి

ఐటీ సెక్రటరీ, జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్

విశాలాంధ్ర - నంద్యాల : ప్రతిపేదవాడికి రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్యాన్ని అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన లక్ష్యమని ఐటీ సెక్రటరీ, జిల్లా ప్రత్యేక అధికారి కోనశశిధర్ పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల నిర్వహణ పనితీరుపై జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి సమీక్షించారు. అనంతరం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వైద్యశిబిరాల నిర్వహణపై సంబంధిత వైద్యాధికారులు, నియోజకవర్గ స్పెషల్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీ సెక్రటరీ, జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. వైద్య శిబిరాల్లో గుర్తించిన రోగులకు మెరుగైన పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించాలన్నారు. శిబిరాల్లో పెద్దవ్యాధులకు గురైన బాధితులను రెఫెరల్ ఆస్పత్రులకు పంపడమే కాకుండా వాటిని ఫాలో అప్ చేసే బాధ్యతను వైద్యులు తీసుకోవాలన్నారు. జేసీ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వైద్య శిబిరాల్లో చేస్తున్న ఏర్పాట్ల గురించి వివరించారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో 128, అర్బన్ ప్రాంతాలలో 7 వైద్య శిబిరాలు నిర్వహించమన్నారు. ఈ వైద్యశిబిరాల్లో 58 వేల మంది ఓపి నమోదైనట్లు వివరించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా.వెంకటరమణ, డీసీహెచ్ఎస్ డా.జఫ్రుల్లా, డీఆర్వో పుల్లయ్య, జడ్‌పీ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వర్ సమస్య పరిష్కరించాలంటూ వినతి

విశాలాంధ్ర - మిదుతూరు : ఈ నెల 5 నుండి సర్వర్ సమస్యతో ఈ పాస్ మిషన్లు పని చేయక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రేషన్ కార్డుదారుల నుండి దాడులు జరిగే అవకాశం ఉందని, దీంతో విధులకు హాజరు కాలేమని మిడుతూరు మండలఎండీయూ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రాజు తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన తహశీల్దార్ ప్రకాష్‌బాబుకు సమస్య పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రేషన్ కార్డ్ దారులకు 28 శాతం మాత్రమే పంపిణీ చేశామన్నారు. రేషన్‌పంపిణీ చేయడానికి వీలుగా ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి సర్వర్ సమస్య క్లియర్ చేసి ఆఫ్‌లైన్ రేషన్ ఇవ్వడానికిఅవకాశం కల్పించాలన్నారు. కార్డు దారుల నుండి మాకు ఎలాంటి హాని కలగకుండా భద్రతకల్పించి, 2 సార్లు వేలిముద్ర ఉండటంతో కార్డుదారుల నుండి ఎండీయూలమైన మేము చాలా ఇబ్బంది పడుతున్నామని, ఈ సమస్య పరిష్కరించే వరకు విధులకు హాజరుకామని తెలిపారు. వెంకటేశ్వర్లు, మధుబాబు,చంద్రమౌళి,సాంబశివుడు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాన్సిరాం వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : స్థానిక చౌడేశ్వరిదేవి ఆవరణంలోని కాన్సిరాం విగ్రహానికి బీఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ స్వాములు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ నిర్మాత రామదాసియా శిక్కుచమార్ కులస్తులైన తేల్‌సింగ్, బిషన్‌సింగ్ కౌర్‌లకు 1934 మార్చి 15న పంజాబ్ రాష్ట్రంలో రోపార్ జిల్లా, కావాస్‌పూర్‌లో ఆయన జన్మించారన్నారు. జ్యోతిరావ్‌పూలే, ఛత్రపతి సాహు మహరాజ్, పెరియార్ ఇ.వి.రామస్వామి నాయకర్, నారాయణ గురు, అంబేద్కర్‌ల ప్రబోధాలను రాజ్యాధికారం వైపు నడిపి విజయాలు సాధించారన్నారు. తన 31వ ఏటనే అంబేద్కర్ రచించిన 'కుల నిర్మూలన' గ్రంథం ద్వారా ప్రేరేపితుడై తన తల్లికి 30 పేజీల ఉత్తరం రాస్తూ 'ఇక నుంచి నేను కుటుంబ బాంధవ్యాలను తెంచుకుంటున్నాన్నాని నా కోసం మీరు వెతకవద్దు' అంటూ బయటికి వెళ్లి, చనిపోయే వరకు తిరిగి ఇంటికి వెళ్లలేదన్నారు. 2006 అక్టోబరు 9న కాన్షీరాం మరణించడం జరిగిందని, ఆయన పయనించిన బాటలో నడిచి బహుజనులకు రాజ్యాధికారం తెచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ప్రసాదు, మల్యాల మాజీ సర్పంచ్ నాగరాజు, సుమంత్, భాష, రవి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు,మంగళవారం 10,అక్టోబర్ 2023

ఉద్యోగాలు ఇవ్వాలని కలెక్టర్ ను కలిసిన ఏఐటీయూసీ

విశాలాంధ్ర - కర్నూలు : ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అనేక సంవత్సరాలుగా పనిచేసిన 107 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులను అన్యాయంగా ఎలాంటి తప్పు చేయకుండా ఉద్యోగాల నుండి తొలగించారని తొలగించి ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు.సోమవారం గ్రీవెన్‌సెల్లట కలెక్టర్‌ను కలసిన వారిలో ఏపీ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎన్ మనోహర్ మాణిక్యం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మునెప్ప ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ డిప్యూటీ సెక్రెటరీ టి.రామాంజనేయులు రవితేజ లు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి సుజనా గారు మాట్లాడుతూ పీఏ ను పిలిపించి హాస్పటల్ సూపరిటెండెంట్‌తో ఈరోజు సాయంత్రం తనతో మీటింగ్ ఏర్పాటు చేయమని చెప్పి మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

అక్రమ కట్టడాలను కూల్చివేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అక్రమ కట్టడాలకు వ్యతిరేకంగా ఈరోజు ఉదయం 11 గంటలకు కర్నూలు కలెక్టరేట్ ముందు సిపిఐ పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో ధర్నా, ఈ ధర్నాకి సిపిఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ అధ్యక్ష వహించగా ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ కర్నూలు నగరంలోని 17వ వార్డులో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి హాస్పిటల్ నిర్మాణం చేయడం జరిగింది. హాస్పిటల్ ప్రహరీ గోడ నిర్మాణం చేసిన సందర్భంగా అనేక సంవత్సరాలుగా మురికి కాలువ అటువైపు వెళ్లి సూర్య హాస్పిటల్ మీదుగా శుద్ధ వాగులోకి కలుస్తుంది అలాంటి మురికి కాలవను ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మించడం ద్వారా పూర్తిగా మురికి నీరు ఆగిపోయి చిన్నపాటి చెరువును తలపిస్తుంది. ఈ నీరంతా భూమిలోకి ఇంకి చుట్టుపక్కల ఉన్న అపార్ట్మెంట్ల బోర్లలోకి వెళ్తున్నాయి. అపార్ట్మెంట్లో ప్రజలు బోర్ల నీళ్లు వాడుకోవడానికి కూడా పనికి రావడం లేదు, ఇలాగే ఉంటే చుట్టుపక్కల ప్రజానీకానికి జబ్బులు రావడం ఖాయమని అక్కడున్నటువంటి ప్రజలందరూ కూడా గతంలో మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు కావున ఆ ఏరియా ప్రజలందరూ సిపిఐ పార్టీ నాయకులను ఆశ్రయించడంతో అపార్ట్మెంట్ ప్రజలకు మద్దతుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వారి సమస్య పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని లేని ఎడల ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు . ధర్నా అనంతరం స్పందనలో కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను వివరించగా త్వరలోనే మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని సిపిఐ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం లో సిపిఐ నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు బిసన్న ,నాగరాజు, నల్లన్న ,భద్ర ,కుమారు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, బాబయ్య ,రామచంద్ర ,కుమార్,రాజ, మహిళా నాయకులు కోటమ్మ ,నాగేశమ్మ ,ఆశాభోగం, జల్లి జ్యోతి, తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - ఆస్పరి : నగరూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రవికుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వవర్ధన్ రెడ్డిలు తెలిపారు. సోమవారం రాత్రి సాయి పోటీలలో ఎంపికైన విద్యార్థులను విద్యా కమిటీ చైర్మన్ రామాంజనే యులుతో పాటు ఉపాధ్యాయుల బృందం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన నంద్యాల పట్టణంలో నిర్వహించిన అండర్ 14, 17 త్రోబాల్ బాల బాలికల ఎంపిక పోటీలలో నగరూరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అండర్ 14 విభాగంలో 9వ తరగతి చదువుతున్న అఖిల, 8వ తరగతి చదువుతున్న మనోజ్ లు అలాగే అండర్ 17 విభాగంలో 9వ తరగతి చదువుతున్న వరుణ్ తేజ, మేఘన, మనోజ్ అలాగే అండర్ 17 విభాగంలో 10వ తరగతి చదువుతున్న వరుణ్ తేజ, మేఘన లు అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు వారు వివరించారు. ఒకే సమయంలో రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు ఎప్పటకప్పుడు పరిష్కరించాలని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ఏ.భార్గవ తేజ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాల క సంస్థ సమావేశ భవనంలో నిర్వహించిన స్పందన కార్యక్రమ ంలో కమిషనర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఎస్.ఈ. వేణుగోపాల్, డిప్యూటీ సిటీ ప్లానర్ మోహన్ కుమార్,మేనేజర్ చిన్న రాముడులు పాల్గొన్నారు. తుంగభద్రా కాలనీలో త్రాగునీటి, డ్రైనేజీ సమస్య,కరీం నగర్, జ్యుడీషియల్ కాలనీలో మురుగు నీటి సమస్య,రాందాస్ నగర్ లో సి.సి రోడ్డు నిర్మాణం చేపట్టాలని,ఆయేషా, సఫూర ఖాతూన్,రత్నమ్మ లు టిడ్కో గృహము రద్దు చేసి, కట్టిన డబ్బులు వాపస్ ఇవ్వాలని కోరుతూ అర్జీలు ఇచ్చారని కమీషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను లను నాణ్యతగా పరిష్కరించడం అత్యంత కీలకమన్నారు.

కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలి

విశాలాంధ్ర-కోసిగి : స్మశాన వాటికలో మట్టి గుంతలు తీసే కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ సోమవారం స్పందన కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. డి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు తిక్కయ్య అధ్యక్షత , సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ , మండల సహాయ కార్యదర్శి ఓంకార్ స్వామి,ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు ఎస్.ఈరేష్ లు మాట్లాడుతూ మండలంలో ఎన్నో సంవత్సరాలుగా స్మశాన వాటికలో మట్టి గుంతలు తీసే కార్మికులు గ్రామాలలో మండలంలో అధిక సంఖ్యలో కార్మికులు ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ పెన్షన్ మంజూరు చేసి వారిని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే డప్పు కళాకారులకు, చెప్పులు కుట్టే కార్మికులకు, చర్మగార కార్మికులకు, మత్స్యకార కార్మికులకు, ఒంటరి మహిళలకు, వితంతు మహిళలకు, వయసును కుదించి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలన్నారు. వినతి పత్రం స్వీకరించిన తహసిల్దార్ స్పందిస్తూ వెంటనే కలెక్టరుగారి దృష్టికి విషయం తీసుకెళతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ మండల నాయకులు పరిషప్ప,రాము,ఎల్లప్ప,కోసిగయ్య,నరసయ్య, ముకప్ప,ఈరన్న, పాల్గొన్నారు.

విద్యార్థులను లైంగికంగా వేధిస్తున్న ఉపాధ్యాయుడు

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : ఓర్వకల్లు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రాంబాబును తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాంబాబు విద్యాబుద్ధులు నేర్పాల్సిన స్థానంలో ఉంటూ కామ క్రీడలను ప్రదర్శించడం గురువుతనానికే మచ్చ తెచ్చే విధంగా ప్రవర్తించడం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను రహస్య గదుల్లోకి తీసుకొని వెళ్ళి, లైంగికంగా వేధింపులకు పాల్పడడం జరుగుతోందని అన్నారు.గతంలో కూడా తడకనపల్లి, కొంగనపాడు,కోవెలకుంట్ల,కంపమల్ల,ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న సమయంలో కూడా ఇలాంటి అఘాయిత్యాలకే ఒడిగట్టడం జరిగిందని అన్నారు.ఇలాంటి ఘటనలను ఎండగట్టాల్సిన విద్యాశాఖాధి కారులు రాంబాబుకి వత్తాసు పలికి మరిపించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణమే రాంబాబును విధుల నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాజు,నవదీప్, వినయ్, గోవర్ధన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సైకో జగన్ కు ఓటుతో బుద్ధి చెప్పాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రజాస్వామ్యంలో ఓటే ఒక ఆయుధమని, ఆయుధంతోనే నియంత సైకో జగన్ కు బుద్ధి చెప్పాలని టిడిపి రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా టిజి.భరత్, ఆకేపోగు ప్రభాకర్ ఆధ్వర్యంలో కర్నూలు ధర్నా చౌక్,బి.తాండ్రపాడు గ్రామంలో కొనసాగుతున్న నిరాహార దీక్షా శిబిరాలను సోమిశెట్టి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, కోట్ల కవితమ్మ,పురుషోత్తం రెడ్డి,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

- రూ,10 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మున్సిపల్ ఉద్యోగులు

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని మున్సిపల్ చరిత్రలో మున్సిపల్ కార్యాలయంలో మొట్టమొదటిసారి మున్సిపల్ ఉద్యోగులు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడడం ఇదే ప్రథమం. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎస్ జి టి ఉపాధ్యాయుడు ఎం శ్రీనివాసులు నుండి నాన్ ట్రావెల్ సర్టిఫికేట్ కోసం మున్సిపల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ చరణ్, జూనియర్ అసిస్టెంట్ మహాలక్ష్మి లు రూ.10వేలు లంచం తీసుకుంటూ ఉండగా కర్నూల్ ఏసీబీ డీఎస్పి వెంకటాద్రి పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కర్నూలు ఏసీబీ డీఎస్పీ వెంకటాద్రి మాట్లాడుతూ ఆదోని ఆదిఆంధ్ర మున్సిపల్ పాఠశాలలో ఎస్జిటి టీచర్గా పనిచేస్తున్న ఎం శ్రీనివాసులు నాన్ ట్రావెల్ సర్టిఫికెట్ కోసం రూ.30 వేలు లంచం అడుగుతున్నారని ఈనెల 7వ తేదీన ఫిర్యాదు చేయడం జరిగింది. ఇందులో భాగంగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగిందని డీఎస్పి తెలిపారు. లంచం తీసుకున్న ఉద్యోగస్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచాలు అడిగితే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అవినీతి నిరోధక శాఖ 14400 నెంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని డీఎస్పీ తెలిపారు. ఈ దాడుల్లో తేజేశ్వరరావు, కృష్ణారెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైలులలో జనరల్ బోగిల సంఖ్య పెంచాలి

ప్యాసింజర్ రైళ్ళను తిరిగి ప్రారంభించాలి ...ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : దేశవ్యాప్తంగా ఎక్స్‌ప్రెస్ రైళ్లలో సాధారణ ప్రజలు ప్రయాణించే విధంగా జనరల్ భోగిల సంఖ్య పెంచాలని కరోనా సమయంలో నిలిపివేసిన ప్యాసింజర్ రైలు తిరిగి ప్రారంభించి సాధారణ పేద ప్రజలకు రైలు సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు కర్నూల్ నగరంలోని స్టేషన్ మేనేజర్ లక్ష్మణ్ వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లిఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె శ్రీనివాసులు, నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య, బిసన్న, నగర నాయకులు మధు, నాగరాజు, ఇంతియాజ్ భాష, సూరి, ఇమ్మానియేల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు, బిసన్నలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కరోనాను సాకుగా చూపించి చాలా ప్యాసింజర్ రైలు రద్దుచేసి ఇప్పటివరకు తిరిగి ప్రారంభించకపోవడం పేద మధ్యతరగతి ప్రజలకు ప్రయాణం భారంగా మారిందన్నారు.ప్రజలు వారి అవసరాల నిమిత్తం కారు చౌకగా, సౌకర్యవంతంగా, భద్రతతో కూడిన ప్రయాణం రైల్వే ప్రయాణం అన్నారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా లాభాల బాటలో ఉండే రైల్వే వ్యవస్థను నష్టాల బాట చూపించడం కోసం కరోనాను సాకుగా చూపించి ప్యాసింజర్ రైలు రద్దుచేసి, ఎక్స్‌ప్రెస్ రైళ్లో జనరల్ బోగీలను రెండు పెట్టెలకు మాత్రమే తగ్గించి పేద ప్రజలు జనరల్ బోగీలో ఒకరిపై ఒకరు నిలబడి ప్రయాణం చేసే దుస్థితి నెలకొందన్నారు. మధ్యతరగతి సామాన్య ప్రజలకు అందనంత రేట్లతో వందే భారత్ పేరుతో రైలు ప్రవేశపెట్టి ప్రచార ఆర్భాటాలు చేసుకుంటున్నారే తప్ప దానివల్ల కలుగుతున్న ప్రయోజనాలు ప్రజల గమనిస్తూనే ఉన్నారన్నారు.బిజెపి ప్రభుత్వానికి ఓట్లేసి గెలిపించిన ప్రజల కంటే అంబానీ,ఆదానిలే ఎక్కువైపోయారని వారి కోసమే రైల్వే ప్రైవేటీకరణ కోసం ప్రయత్నం చేస్తున్నారన్నారు, బిజెపి ప్రయత్నాల ప్రజల నిశితంగా గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైల్వే వ్యవస్థ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకొని రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. రైల్వే క్యాంటీన్లో ప్రయాణికులకు నాణ్యమైన భోజన సౌకర్యాలు కలిగే విధంగా , వందే భరత్ రైలు టికెట్లు ధరలు తగ్గించాలని, కరోనా కంటే ముందు ఎక్స్‌ప్రెస్ రైలు ఆగే అన్ని స్టేషన్లలో ఇప్పుడు కూడా ట్రెన్‌లు ఆపాలని, సామాన్య ప్రజల అవసరాలకు అనుగుణంగా రైల్వే వ్యవస్థల నడపాలే తప్ప కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రైల్వే వ్యవస్థను పేద ,మధ్యతరగతి ప్రజలకు దూరం చేయాలని చూస్తే ఏఐవైఎఫ్ గా ప్రజలందరిని కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు.

హౌసింగ్ లో దళారీ వ్యవస్థను అరికట్టాలి

విశాలాంధ్ర - ఆస్పరి : అవినీతి అక్రమాలకు అడ్డాగా హౌసింగ్ కార్యాలయం మారిందని, హౌసింగ్ లబ్దిదారుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న మధ్య దళారీ వ్యవస్థను అరికట్టాలని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ లబ్ధిదారుల నుండి హౌసింగ్ అధికారులు మధ్య దళారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, ఒక్కొక్క లబ్ధిదారు నుండి 30 వేల రూపాయలు నుండి 40 వేల రూపాయలు వరకు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు జగనన్న హౌసింగ్ లబ్ధిదారులకు ఇల్లు కూడ నిర్మించలేదని, అలాగే జగనన్న కాలనీలో ఇప్పటివరకు గుంతలు తవ్వి వదిలేసారని అన్నారు. మండలంలో హౌసింగ్ అధికారులు పేరు చెబుతూ మధ్య దళారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ యదేచ్ఛగా దోపిడీ చేస్తున్నారని,ఇంత జరుగుతున్నా మండల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారని తెలిపారు. అనంతరం మండల తాసిల్దార్ కుమారస్వామికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్, సిపిఐ సీనియర్ నాయకులు అంజనేయ, బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, సిన్నేటి తాత, ఏఐవైఎఫ్ నాయకులు రమేష్, రంగప్ప, లక్ష్మన్న పాల్గొన్నారు.

చేగువేరా పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం

విశాలాంధ్ర- పత్తికొండ: విప్లవ ధ్రువతార చేగువేరా 54వ వర్ధంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో చేగువేరా చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని, పేదలను కాపాడడంలో తెగువ చూపిన చేగువేరా పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. చేగువేరా పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యువత ఉద్యమాలు చేపట్టాలన్నారు. ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు పెద్దయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి హనుమేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, తిమ్మయ్య, నాయకులు నెట్టికంటయ్య, రంగన్న, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కోడుమూరు : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో యువతకు ఆదర్శప్రాయుడైన చే గువేరా 56వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ శ్రీరాములు గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామిలు చేగువేరా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు వీరాంజనేయులు,సుధాకర్,మునిస్వామి,రంజిత్,రాఘవేంద్ర,వీరేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని, పేదలను కాపాడడంలో తెగువ చూపిన చేగువేరా పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి మహేష్ లు తెలిపారు. సోమవారం కర్నూలులోని సి ఆర్ భవన్ లో చేగువేరా 56 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు మునిస్వామి, చంటి, నాయకులు రవి, శివరాజ్, రాజశేఖర్, బన్నీ, ఏఐవైఎఫ్ నాయకులు బాబయ్య, నాగరాజు, మధు శ్రీనివాసులు, రమేష్ లు పాల్గొన్నారు.

పబ్లిక్‌గా బస్టాండ్‌లో "మట్కా"

విశాలాంధ్ర - కోసిగి : ఆర్టీసీ బస్టాండ్ మరియు కోసిగయ్య ఆలయ ప్రాంగణం లో పబ్లిక్ గా మట్కా రాస్తున్నారు. ఏ మాత్రం అధికారుల భయం లేకుండా మూడు క్లోజులు , ఆరు ఓపెన్లుగా మట్కా దందా కళకళలాడుతుంది. మండలానికి 30 గ్రామాలు ఉన్నాయి.ప్రతిరోజు తమ గమ్యస్థానాలను చేరడానికి ఆర్టీసీ బస్టాండ్‌లో వచ్చే ప్రయాణికులతో పాటు , మట్కా ఆడే వ్యక్తులతో ప్రాంగణమంతా నిండి ఉంటుంది. ఇతర గ్రామాల నుంచి వచ్చే ప్రజలు ఇంత పబ్లిక్‌గా బస్టాండ్‌లో మట్కా నడుస్తుండడం చూసి ఆశ్చర్యానికి గురవుతున్నారు. కోసిగి చరిత్రలో కని విని ఎరుగని విధంగా ఇంత ఓపెన్‌గా మట్కా దందా సాగుతున్న పోలీస్ అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అది కూడా ప్రభుత్వ సంస్థ అయిన ఆర్టీసీ బస్టాండ్ మరియు దేవాదాయ శాఖ అయిన కోసిగయ్య ఆలయ ప్రాంగణంలో ఇంత ఓపెన్ గా మట్కా దందా జరగటం చూసి గ్రామ ప్రజలు నోళ్ళు మూసుకుంటున్నారు. మట్కా మహమ్మారిలో పడి కుటుంబాలు అప్పుల బాధతో కుమిలిపోతున్నారు. తమ నెంబర్ ముందు రాయమంటే తమ నెంబర్ ముందు రాయమని క్యూలో నిల్చోని మరి వేలాది రూపాయలు నాశనం చేసుకుంటున్నారు. ప్రతిరోజు 10 లక్షల బీట్ నడుస్తుందని గ్రామ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కోసిగితో పాటు వందగల్లు గ్రామంలో కూడా పబ్లిక్‌గా మట్కా బీట్ రాస్తున్నారు. మట్కా బిటర్లు పబ్లిక్ గా జనవాసంలో తిరుగుతూ తమ దందాను కొనసాగిస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. మట్కా మహమ్మారిని పోలీసు అధికారులు ఎంతవరకు అరికడతారో చూడాలి మరి...

అక్రమంగా వసూలు చేసిన ఫీజులను తిరిగి చెల్లించాలి

విశాలాంధ్ర - కర్నూలు : క్లస్టర్ యూనివర్సిటీలో విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన విద్యార్థుల ఫీజులను తిరిగి విద్యార్థులకు చెల్లించేలా చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సృజన మేడంకి వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీలో జేవిడికి ఎలిజిబుల్ అయినటువంటి విద్యార్థుల నుంచి కూడా అక్రమంగా కోర్సు ఫీజులను వసూలు చేశారని వాటిని తిరిగి ఇవ్వాలన్నారు. విద్యార్థుల డబ్బులను వారి సొంత అకౌంట్లోకి ట్రాన్స్ఫర్లు చేసుకుంటున్నటువంటి వి.సి.రిజిస్టర్ లను తక్షణమే ఆ పదవుల నుంచి తొలగించి విద్యార్థుల నుంచి వసూలు చేసిన కోర్సు ఫీజులను తిరిగి విద్యార్థులకే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్,మునిస్వామి నగర కోశాధికారి అశోక్ నగర నాయకులు రవి, రాజశేఖర్, రంగస్వామి పాల్గొన్నారు.

చంద్రబాబును విడుదల చేయాలని అరగుండు గీయించుకొని నిరసన...

విశాలాంధ్ర - పత్తికొండ: చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని కోరుతూ నలకదొడ్డి గ్రామానికి చెందిన యువకుడు హరిజన వీరేష్ సోమవారం పత్తికొండలో అరగుండు గీయించుకొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. నాలుగు స్తంభాల మండపం దగ్గర చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 27వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో తెలుగుదేశం పార్టీకి చెందిన నలకదొడ్డి గ్రామస్తులు కూర్చున్నారు. ఈ సందర్భంగా తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి కేఈ.శ్యాం బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపుదామన్నారు. రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు తోనే సాధ్యమని, బాబును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సాంబ శివారెడ్డి, బత్తిన లోకనాథ్, కడవల సుధాకర్, శ్రీనివాసులు, గుడిసె నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులపై వేధింపులను ఆపాలి

విశాలాంధ్ర-పత్తికొండ : తోపుడు బండ్ల కార్మికులపై పోలీసుల వేధింపులు ఆపాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం తోపుడుబండ్ల కార్మికులతో కలిసి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాలుగు స్తంభాల మండపం దగ్గర ధర్నా నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ రోడ్డు సైడ్ తోపుడు బండ్లు పెట్టుకొని పండ్లు, కూరగాయలు వ్యాపారం చేసుకుంటున్న కార్మికులను పోలీసులు వేధింపులకు గురి చేయడం సరైంది కాదన్నారు. తోపుడు బండ్లు వ్యాపారులు రోజంతా కష్టపడితే గాని కుటుంబం నడవడం కష్టంగా ఉంటుందని,వీరిపై పోలీసులు రోడ్డుకు అడ్డంగా పెట్టుకున్నారు అంటూ తరచూ జరిమానాలు విధించడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. రోడ్డు సైడ్ వ్యాపారాలు చేసుకుంటున్న కార్మికులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు 3000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్యఅధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి రంగన్న, సిపిఐ తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, నాయకులు మాదన్న, ఓబులేసు, ఈరన్న, శేషు, రంగస్వామి, భాష, రవి, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

" రైళ్లలో జనరల్ బోగీలు పెంచాలి

విశాలాంధ్ర-కోసిగి : ఎక్స్ ప్రెస్ రైల్లో జనరల్ బోగీలు పెంచాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రైల్వే మేనేజర్లకు వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందనీ ఇందులో భాగంగా స్థానిక రైల్వే స్టేషన్ మాస్టర్ కు సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ తాలుక ప్రధాన కార్యదర్శి ఎం.రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన వందే భారత్ కొత్త కొత్త హంగులతో రూపొందించినప్పటికీ వాటి టికెట్ ధరలు మాత్రం విమాన స్థాయి ధరలు మాదిరిగా ఉన్నాయనీ, సామాన్య ప్రజలు ప్రయాణం చేయలేకపోతున్నారని వందే భారత్ రైల్ టికెట్ల ధరలు తగ్గించి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు నరేష్, ఫణీంద్ర, విశ్వనాథ్, వీరేష్, జీవన్ తదితులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ప్రభుత్వ నిబంధనలను పాటించ కుండా ప్రభుత్వ సెలవు దినాల్లో విద్యాసంస్థలు నడుపుతున్న అక్షర శ్రీ, నారాయణ,శ్రీ చైతన్య, భాష్యం లాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు సోమవారం స్పందన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయ కులు వినతిపత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు దస్తగిరి మాట్లాడుతూ సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించి సమయపాలన లేకుండా విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వేలకు వేలు ఫీజులను విద్యార్థుల తల్లిదండ్రులతో అక్రమంగా వసూలు చేస్తున్నారని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వీరేంద్ర,లక్ష్మీనా రాయణ,ప్రభా,అభిమిత్ర,జీవన్ పాల్గొన్నారు.